# కథా సంగ్రహము.

అహోబిల ప్రాంతంలోని చెంచుజాతికి కులపెద్ద, అహోబిల నరసింహునకు పరమభక్తుడు అయిన శిఖినాయకుడు కొడుకుకోసం ఆశిస్తే స్వామికూతురిని ప్రసాదిస్తాడు. ఆ పిల్లను స్వామిపాదాల ముందర పడేసి శిఖినాయకుడు తీసికొమ్మంటాడు. "ఆ పిల్లను నేనే పరిగ్రహిస్తాను. అందాక నీవు పెంచుతుండమని" అశరీరవాణి ఆజ్ఞాపిస్తుంది. ఆ ఆజ్ఞకు బద్ధుడై శిఖినాయకుడు ఆ పిల్లకు చెంచులక్ష్మి అని పేరుపెట్టి నరసింహస్వామిమీద భక్తిని ఆమె మనస్సులో నాటి, ఆమెను మొగపిల్లవాడులాగ పెంచుతాడు.

అలా ఆజ్ఞ యిచ్చిన ఆ శరీరవాణి వైకుంఠంలో ఆదిలక్ష్మితో శయ్యామందిరంలో ఉన్న మహావిష్ణువు. ఆదిలక్ష్మి యీ మాటవిని అనుమానం పడుతుంది. సరిగ్గా సకాలానికే అక్కడకు విచ్చేసిన నారదుడు ఆదిలక్ష్మిలో రగుల్కొంటున్న మంటలో ఆజ్యం పోస్తాడు.

చెంచులక్ష్మి మగవాడి లక్షణాలతో పెరుగుతూ ఎవరిని లెక్క చేయదు. నారదుడు యీ సంగతి మహావిష్ణువుకు ఎరింగిస్తాడు. మహావిష్ణువు చెంచువేషంతో, చెంచు నరసింహుడనే పేరుతో, అడవిలో, ఒంటరిగా వేటాడుతున్న చెంచులక్ష్మితో ముఖాముఖీ తారసిల్లుతాడు. ఆయన సామాన్య మానవుడనుకొని చెంచులక్ష్మి ఆటలు పట్టిస్తుంది. లీలా మానుష విగ్రహుడు సమయానికి తగినట్టు నాటకమాడి చెంచులక్ష్మిలోని ప్రణయ జీవజంతువులను కదుపుతాడు.

నారదుని పౌరోహిత్యం క్రింద చెంచులక్ష్మి చెంచునరసింహులు పెండ్లి చేసుకొంటారు. కొండల్లో, లోయల్లో, గుహల్లో, ప్రకృతి కాటపట్టయిన అన్ని రంగభూముల్లో ప్రేమ పయ్యాటలాడుతుంటారు.

వీళ్లిద్దరూ యిల్లా ఉంటే అనుమానంలో కుమిలిపోతూన్న ఆదిలక్ష్మి, స్వామికి తనకూతురినిచ్చి తనమాట నిలుపుకోవాలని ఎంతో ఆశతో ఉన్న శిఖినాయకుడు ఏమయ్యేటట్లు?—

ఈ రసవత్తరమైన గాథను తెరమీద చూడండి.

# తారాగణము

నాగయ్య ... శిఖినాయకుడు

నారాయణరావు ... మహావిష్ణు

కమలాకోట్నీస్ ... చెంచులక్ష్మి

ఋష్యేంద్రమణి ... ఆదిలక్ష్మి

లంక సత్యం ... రామన్న

గరుడ్ ... నారదుడు

*

దర్శకుడు :
ఎస్. సౌందరరాజన్

ఛాయాగ్రహణం :
జితేన్ బెనర్జి

శబ్దము :
దిన్షా కె. టెహ్రానీ

కథ, మాటలు, పాటలు :
సముద్రాల రాఘవాచార్య

*

స్టూడియో : న్యూటోన్, మదరాసు.

ఆంధ్ర దేశానికి డిస్ట్రిబ్యూటర్లు :

**చాబ్రియా టాకీస్, బెజవాడ.**

# పాటలు.

## (1) శ్రీ నాయకుడు.

ఇంతకన్న నాకేది భాగ్యమూ। నా నోములెల్ల ఫలియించెగా॥ (ఇంత)
కాదు కూడదన్న కూతురికి నొసఁగి। ఆదిదేవుడే నాకల్లుడౌనట॥ (ఇంత)
మానవాళి కేపలేని పదవి-నా। కొసగితివో-అహోబిలా
ఆమె [illegible] లక్ష్మీ నరసింహా జై జై
జై జై లక్ష్మీ నరసింహా। అహోబిలేశా నరసింహా
కనక కశిపుహర నరసింహా। సగజనపాలా నరసింహా
జై లక్ష్మీ నరసింహా-అహోబిలేశా నరసింహా (జైజై)

## (2) నారదుడు.

కమలా నాథా-జగన్నాథా। కమలా మోహనా॥ (కమ)
కమలభవాద్యభిపద కమలా। కమల నిలయ హృదయామృత సేవిత
విమల చరణా భవతారణా। కమలాలయ దరహాస కౌముది
సుముఖీన ముఖ కమలా॥ (కమ)

## (3) ఆదిలక్ష్మి.

అతిభాగ్యశాలి నారీ। పతిచరణ కమల పూజారి (అతి)
వెలుగు నీడవలెనడి పోక। చెంపుని చే విడకా
వలచి శ్రీరమణుని చేపలపించుకొనే। కులుకులాడి బ్రతుకే కృతిగా (అతి)
తన మనసే పతి కొలువుకూటమై। తానే కూరిమి వలపు బోటియై
తనకను పన్నలే శాసనములుగా। మనగల సతియే పతిగా (అతి)

## (4) చెంచులక్ష్మి.

ఏలుకోవయ్యా ఓబులేశా, మొక్కులు కోవయ్యా
వేలుపవు చల్లగా మొక్కులు కోవయ్యా
బాటలో కానీ-ఏపాటలో కాని, లోటుపాటులు కలుగనీక
నీటుగోటులు తొలగనీక (ఏలు)

## (5) శిఖినాయకుడు.

నీదే భారముగాదా-దేవా। తోడునీడ నీవేగాదా
పెంచేవరకే పితరులమాట। పెరిగే పాటికి గొనరాదా
చనియె పాలానికి వేటాడగనీ। ఉనికిమాచుకొని ఒంటరిగా॥ (నీదే)
ఎరుగదు మాటలలో మర్మము। ఎరుగదు నైజములోకఘృతిరె
వెరువదు పంతాలకు ఏగతి। కరుణించెదవో కలగు నాదుఃమది॥ (నీదే)

## (6) మహావిష్ణు.

ఆడది ఆడదే, ఆడనేర్చి వేటాడనేర్చినా—
సొగసువాడు దరిచేరి-వగలుచూపి, లోవలపురేపి- బెగడుమాపి
చేయివేసేవరకే, మగువల మగసిరికాదా-ఆపైనా (ఆ)

## (7) ఆదిలక్ష్మి.

నిజమాడుదాన నీదానా, నినునమ్మమనేదానా (నిజ)
ననుమీరిన సౌరజాణ, నినుమించిన దొరనేగానా
మనలోనా మనవలపులోనా, గొనజాలరు పాలెవరైనా
నిజమాడుదాన నీదాన (నిజ)

## (8) చెంచులక్ష్మి.

కనిపించితివా నరసింహా, కనికరించినావా యీ లీలా—
మాలిమి మీరా మాలతి పూలా, మాలలొసగినా నేమో
తొలిబామున ఏ పూజచేసినా
ఫలమో నాకిటు దొరికినావుగా— (కని)
కన్నులారగ కన్నారా, నిన్నునురువగ చేరనురా- నే
నన్నెన్నటికిని విడువకుమా
నా పెన్నిధానమా - నరసింహా (కని)

## (9) నారదుడు.

కమలానాథా- జగన్నాథ, కమలభవార్చితపదకమలా (కమ)
కమలాదేవిని పరిభవింపగా, సమయము నేటికి దొరికెనుగా
కమలాపతియే సూత్రధారిగా, నాటక మిక్క నేనాడింతునుగా (కమ.)

# చెంచు లక్ష్మి & చెంచు నరసింహుడు.

## (10) చెంచులక్ష్మి.

మధురముగా - ఆహా - మధురముగా
యీ జీవనమే మధురముగా——

చెంచు నరసింహుడు ;——
ఈ జీవనమే మధురముగా

నరసింహుడు & చెంచులక్ష్మి :——
మధురముగా .. ఎంతో మధురముగా

చెంచులక్ష్మి :——విరిసి విరియని పూవులలో
తెరచి తేనియ మధురముగా

చెంచు నరసింహుడు ——
పొరలేని మనసులలో పొరలు ప్రేమ మధురముగా

చెంచులక్ష్మి :——
పొరలేని మనసులలో పొరలు ప్రేమ మధురముగా

చెంచులక్ష్మి & చెంచునరశింహుడు :——
మధురముగా ఎంతో మధురముగా

చెంచులక్ష్మి :——నడపుదమా——
చెంచు నరశింహుడు :——నడచు సుమా——
చెంచులక్ష్మి :——మన లీల యిటులే సదా నడపుదమా
చెంచు నరశింహుడు :——మన లీల యిటులే సదా నడచు సుమా
చెంచులక్ష్మి :——సెలయేరై మనవలపే జాలుకొనేనా.
చెంచు నరశింహుడు :——విరినావై మన బ్రతుకు సాగించనే నేను
చెంచులక్ష్మి :—— జల జలా——
చెంచు నరశింహుడు :——గల గలా——

చెంచు నరసింహుడు & చెంచులక్ష్మి :——
జాలుకొనే వలపు సోన సాగిపోదమా

చెంచు నరసింహుడు :——గాలిరాలు తిని కాలము గడిపే
పులుగుల చంపుట పాపముగా

చెంచులక్ష్మి :—ఫలములవలనే పులుగుల తినుట
కులమున కలవాటే, మా కులమున కలవాటే

చెంచులక్ష్మి :—రాజా—

చెంచు నరసింహుడు :—రాణీ—

చెంచులక్ష్మి :—
ఎవరికోసమో యీ ఉయ్యాల - ఎవరు వేసిరో రాజా రాజా

చెంచు నరసింహుడు :—
ప్రేమ జీవనులకే వనదేవి వేళ్ళవేసెనే రాణీ రాణీ

చెంచులక్ష్మి :—మింటికి మంటికి జంటకుదురునా రాజా

చెంచు నరసింహుడు :—
మిన్ను మన్ను మనవలపు జ్యోతితో చెన్నుమీరునే రాణీ

చెంచు నరసింహుడు :—జోజో—జోజో—జోజో రాజకుమారీ
జోజో—చెంచుల రాజకుమారీ

చెంచులక్ష్మి :—జోజో జోజో — జోజో రాజకుమార
చెంచుల రాజకుమారా జోజో

చెంచు నరసింహుడు :—
మనసు కలిసిన మనలో మనకే భేదము లేదుకదా—చెంచితా
మనకే భేదము లేదుకదా

చెంచులక్ష్మి :—మనకే భేదము లేదుకదా

చెంచులక్ష్మి & చెంచు నరసింహుడు :—
మధురముగా యీ జీవనమే మధురముగా

## ఆదిలక్ష్మి & చెంచులక్ష్మి.

## (11) ఆదిలక్ష్మి.

పోవె కదలి పలుగాకీ, పోపోవె, కదలి పలుగాకీ
నిలబోకు మరల కనరాకునాకు (పో)

కాంచులక్ష్మి :—మరియాద గాదు వినుమా
వినుమా - కనుమా
త్వరపడకు దురుసు పలుకాడ నీకు (మరి)

ఆదిలక్ష్మి :—ఆహా !

కాంచులక్ష్మి :—ఊహు !

ఆదిలక్ష్మి :—ఓసి నా కెదురాడెదవే

కాంచులక్ష్మి :—నీ సవతిని నే కానటనే

ఆదిలక్ష్మి :—మందుబెట్టి నా మగని మనసును
మార్చిన సవతిని నీవే నా

కాంచులక్ష్మి :—మగని రొమ్ముపై మడికి వేసుకొని
దిగవా మందులమహిమో—నా

ఆదిలక్ష్మి :—అడవులలో నీ ఆటలు చాలక
వెంటాడితివా వగలాడీ

కాంచులక్ష్మి —అవునే !

ఆదిలక్ష్మి :—ఓహో !

కాంచులక్ష్మి :—మగడుండగ కలవారలమరుగట
మాకుల మెరుగదె వగలాడీ

ఆదిలక్ష్మి :—పోవె కదలి పలుగాకి (పోపోవే)

## 12. శిఖినాయకుడు.

ధన్యుడరా నే నరసింహా । నా జన్మతరించెను రా దేవా (ధన్య
నాపసులేకనజాలిన రూపము । చూచినానురా నరసింహా
క్షణకాలము నీరూపము చూచిన । తనివితీరదో నరసింహా
కలకాలము నీ దర్శన భాగ్యము । కలుగజేయరా నరసింహా
ఆ కరుణారసమే నాటికి నే । మరువబోనురా నరసింహా ॥ (ధన్య)

---

C. C. P. Works, Ltd., 1/17, Mount Road, Madras.

3.90